

బివిడి ప్రసాదరావు



# నవ్వులు కథలు



# కథలు క్రమము

నవ్వొద్దు ప్లీజ్

చెప్పు దెబ్బ

రాంగ్ రూట్

పాపము సుబ్బారావు

పాలికాడు

మునేశ్వర్రావు

# రచయిత మాట

నవ్వులు, పువ్వులు ... తాత్కాలికము. ఐనా, యధార్థ చక్కని, చిక్కని అనుభూతి కారకములు ... అట్టి ధ్యాసతో చేసిన, సాగిన నా కొన్ని రచనలు ... ఇలా, నా ఈ నవ్వులు కథలు ... గా అందిస్తున్నాను. చదవండి ... చదివించండి ...

- బివిడి ప్రసాదరావు

***

## రచయిత గురించి

**పూర్తి పేరు**

## బత్తుల వెంకట దుర్గా ప్రసాదరావు

**ప్రదేశము**

**పార్వతీపురం, విజయనగరము జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, ఇండియా**

**రచయిత తెలుగు బ్లాగ్**

**http://www.bvdprasadarao-pvp.blogspot.com**

***

# నవ్వొద్దు ప్లీజ్

(జన సుధ మాస పత్రిక - జూలై, 1978

ఆమె నెప్పటినించో చూస్తున్నాను.

నే నాఫీసు కెళ్తున్నప్పుడు, వస్తున్నప్పుడు ఆమె ఆ గది కిటికీ వెనక నించి చూస్తోంది నన్ను.

మొదట చూసీ చూడనట్టు, తర్వాత చూడాలన్నట్టు, ఇప్పుడిప్పుడు చూడందే ఉండలేనన్నట్టు చూస్తోందామె.

ఆదివారాలు తప్ప, మిగిలిన రోజుల్లో ఆమె నాకు దర్శన మిచ్చేది.

ఇప్పుడు ఆదివారాలు కూడా నే నీ వీధి లోనించి రావడం, వెళ్లడం అలవాటు చేసుకున్నాను.

ఇక, ఆదివారాలు ఆమె దర్శనం అయ్యేది.

ఈ వీధికి పక్క వీధిలోనే నే నుంటున్న అద్దె ఇల్లు ఉంది.

ఉద్యోగ రీత్యా నేను ఈ ఊరు వచ్చి, రెండు నెలలు కావస్తోంది.

నే నొచ్చిన వారం రోజులు మొదలు పై తతంగమంతా జరుగుతోంది, తూ.చా. తప్పకుండా నేటి వరకు.

ఆమె గురించి పూర్తిగా తెలుసుకోవడానికి నాకు కుతూహలంగా ఉంది. కానీ, నా కెవరూ ఇంకా పరిచయం కాలేదంతగా.

మా ఆఫీసు వాళ్లతో పరిచయం కురిరిందంటే వాళ్లను ఈ విషయం గురించి అడగడానికి నా మనస్సొప్పడం లేదంతగా.

ఆమె చాలా అందంగా ఉంటుంది. ఆ అందమే నన్ను ఆమెకు దగ్గరగా తీసుకు వెళ్తుంది.

అనుకున్న విధంగానే ఆ రోజు మా వాళ్లు నా వద్దకు వచ్చారు.

ఇక్కడే ఎవరింటికో పెళ్లి చూపులకు వెళ్లాలట.

నేను ఏమీ తేల్చుకోలేక, ఏమీ చెప్పలేక పోయాను.

పెళ్లి చూపులకు వెళ్లాను ...

నేను చూడబోయే అమ్మాయి ఆ కిటికీ అమ్మాయే.

ఇది అక్కడకు వెళ్లిన తర్వాత తెలియడంతో నా మనసు ఉప్పొంగిపోయింది.

ఏదో చిన్న చిన్న అవకతవకలు మినహా, ఆమెతో నాకు పెళ్లి నిశ్చయమై పోయింది, సాఫీగానే.

ఆ రోజు మాకు తొలిరేయి -

ఆమెను దగ్గరగా తీసుకున్నాను.

పిలిచాను.

తలెత్తి నా చూపుల్లోకి చూసింది.

'ఊఁ' కొట్టింది సున్నితంగా.

"నే నెంతో అదృష్టవంతుడ్ని" అన్నాను.

"నేను కూడా" చెప్పింది ఆమె.

"ఎందుకనో" కవ్వింతగా అడిగాను.

"మీరు నా భర్త కావడం" సిగ్గుగా పలికిందామె గొంతు.

ఆగి, అడిగాను, నవ్వుతూ - "ప్రతి రోజు నన్ను చూస్తుండే దానివి కదా ... నన్ను ప్రేమించే దానివా, మూగగా".

"ఉహుఁ."

నే నాశ్చర్యపోయాను.

"మరి"

"మీ క్రాఫ్ నన్ను ఆకర్షించింది. దానిని చూడడానికే ప్రతి రోజు గంటల తరబడి ఆ కిటికీ వద్ద నిల్చుండే దానిని" చిన్నగా నవ్వుతూ చెప్పిందామె.

నేనేమీ మాట్లాడలేకపోయాను.

ఢీలా పడిపోయాను.

"మీరలా ఊహించుకొనేవారా... మీరు నన్ను..."

"ప్రేమించాను, మనసారా ... నువ్వు నా భార్య వైతే, ప్రతి నెల, ఆ ఏడు కొండలవాడికి, నా తల నీలాలు, ఏడేళ్ల పాటు సమర్పించుకుంటానని మొక్కు కున్నాను ..." నెమ్మదిగా చెప్పాన్నేను, ఆమె వంక చూస్తూ.

ఆమె చూపుల్లో కలిగే మార్పు నన్ను ఉక్కిరిబిక్కిరి చేసేస్తోంది.

నెమ్మదిగా తల దించుకున్నాను.

***

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Navvulu+Kathalu**

* * *